(భగవాన్ శ్రీ సత్యసాయి బాబాగారి "చిన్న కథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికి చిన్న కథే. ఆ కథలో ఎన్నో, ఎన్నెన్నో భావార్థాలు గూఢార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటిని ఆస్వాదించి ఆనందించండి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్యోపన్యాసాలనుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మిగారి చిన్న కథ ఆధారముతో... మహర్షి)



# పనిలేని మనసు

_మహర్షి

ఒక సైనిక దళంలో మరుకైన సేవా భావంగల ఒక యువకుడు వుండేవాడు. అతను తల్లిదండ్రుల మీద కోపంతో వారికి చెప్పకుండా సైన్యంలో చేరాడు. కానీ, సైనిక దళంలో అందరికంటే కష్టపడి పని చేసి పై అధికారులను మెప్పించగలిగాడు. అతను పనిలోనే నిరంతరం నిమగ్నమయి వుండడం వలన ఇంటి దగ్గర వున్న తల్లిదండ్రులు అసలు గుర్తుకు రాలేదు.

కొంత కాలమైన తరువాత యుద్ధం తాత్కాలికముగా నిలిచిపోవుటచేత సైనికులెవరికీ పని లేకుండా పోయింది. ఆ యువకునికి కూడా పని లేకపోవడంతో ఏదో ఆలోచనలు అతనిని కలవరపెట్టాయి. ఓ చెట్టు క్రింద కూర్చుని "నా తల్లిదండ్రులెలా వున్నారో? నా సోదరి, తమ్ముడు ఎలా వున్నారో? నేను కనపడుటలేదని ఎంత విచారిస్తున్నారో కదా!" అని చింతిస్తూ వున్నాడు. ప్రతి రోజు అతనికి తెలియకుండానే ఇంటి గురించి ఆలోచనలు మనసులో చెలరేగి అతనిని కలవరపెట్టడం మొదలెట్టాయి.


అతనిపై అధికారి అతనిలో వచ్చిన మార్పును గమనించాడు. అతని పరిస్థితి అర్థం చేసుకున్నాడు. ఒకనాడు అతనిని పిలిచి "ఈ స్థలములో నాలుగు అడుగులు అటు, నాలుగు అడుగులు ఇటు గుర్తు పెట్టుకుని గొయ్యి తవ్వు" అని ఆజ్ఞాపించాడు. అతను అలాగే అని ఒక పార తీసుకుని కొంత సేపటికి పని పూర్తి చేశాడు. వెళ్ళి అధికారికి చెప్పాడు. అతను విశ్రమించటానికి ఇంకా రెండు గంటల వ్యవధి వున్నదని తెలుసుకుని "నాయనా! త్రవ్విన మట్టినంతా మళ్ళీ గుంటలో వేయి" అన్నాడు. అతను అలాగే చేశాడు. సుమారు అయిదు గంటల కాలం పనిచేసి శ్రమించినప్పటికీ అలసిపోయాడుకానీ, వుత్సాహంగానే వున్నాడు. ఆ రాత్రి బాగా నిద్ర పోయాడు. అతనికి ఎటువంటి ఆలోచనలు రాలేదు.


మరునాడు అధికారి పిలిచి "నిన్న నీవు పని చేయుచున్నప్పుడు ఏమైనా ఆలోచించినావా? రాత్రి బాగా నిద్ర పట్టిందా?" అని అడిగినాడు. ఆ సైనికుడు "లేదుసార్' నిన్న నాకు పూర్తిగా ఎటువంటి ఆలోచనా రాలేదు. నిద్ర బాగా పట్టింది" అని సమాధానమిచ్చాడు.

"చూశావా? పనిలేని వారికీ అనవసరమైన ఆలోచనలు, ఆందోళనలు. కానీ, ఎప్పుడు ఏదో ఒక పని మీద మనసును లగ్నం చేస్తే ఎంతో సుఖం వుంటుంది కదా!" అని అధికారి వివరించారు.

# బర్త్‌డే గ్రీటింగ్స్

పేరు: కె. అలన్,
పుట్టినతేది: 26.8.91,
తల్లిదండ్రులు: కె. హేమేందర్, లీలాషాలిని,
చిరునామా: బి–29, ఎస్.పి.ఎం., ఓల్డ్ కాలనీ, సిర్పూర్, కాగజ్‌నగర్





పేరు: దీప్తి మౌనిక,
పుట్టినతేది: 1–11–91,
తల్లిదండ్రులు: కాకుల శ్రీనివాస్, శ్రీలక్ష్మి,
చిరునామా: నవరంగ్ టాకీస్ రోడ్, తాడిపత్రి,
అనంతపురం జిల్లా.



పేరు: వి. సంయుక్త,
పుట్టినతేది: 3–3–90,
తల్లిదండ్రులు: వి. శైలజ, వి. రమణ,
చిరునామా: ధర్మవరం, అనంతపురం జిల్లా.